---

పల్లవి: ఎంత చిత్రం కదా ఒక చూపుకే ఒరిగిపోయా

ఎంత ఘోరం కదా ఒక నవ్వుకే ఓడిపోయా

అను పల్లవి: తప్పు ఒప్పు ఆలోచించే వేలే లేదాయె

తప్పనిసరిగా తిప్పలు వచ్చే ప్రేమే వరదాయె

ఈ ముప్పును తప్పుకుపోయే వేరే దారే కనపడదాయె ||పల్లవి||

కంటి వైపు రానంది కునుకు కత్తి మీద సామయింది బతుకు

గుండెల్లోన పుట్టింది ఒణుకు గొంతు దాటి రానంది పలుకు

ఓరి దేవుడో ఇంత కోపమా నాపైన నీకు

చెప్పాలంటే అంత సులభమా శక్తి నివ్వు నాకు

ఇక ఒక పూటైనా ఓర్చుకోగలనా

ఏదేమైనా ఏదో ఒకటి చెప్పేస్తా తనకు ||పల్లవి||

నన్నే గుచ్చి పోయింది సొగసు ఒళ్ళే మరచి పోయింది మనసు

ఉన్నట్టుండి లేచింది వయసు ప్రేమో పిచ్చో నాకేమి తెలుసు

ఎంత ఆపినా ఆగనంది దూకే అడుగు

ఎంత దూరమో తెలియకుంది తుళ్ళే పరుగు

తన తీరమేదైనా ఏ దారిలోనైనా చేరే వరకు

అలుపే లేదు పట్టేస్తా తుదకు ||పల్లవి||అను పల్లవి & పల్లవి||